# సజావుగా ఎమ్మెల్సీ పోలింగ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నేతలు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవోలు

మెదక్ అర్బన్: జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బారులు తీరిన గ్రాడ్యుయేట్ ఓటర్లు

కౌడిపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రులు

చిన్నశంకరంపేట: ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిలబడిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

జిల్లా కేంద్రం మెదక్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును మాజీ జడ్పీ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వినియోగించుకున్నారు. నిజాంపేట ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కేంద్రాల్లో పోలింగ్ సరళిని మెదక్ ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ ముసాద్దీక్, మండల ఎన్నికల అధికారి బాల్‌రెడ్డి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. మనోహరాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని డీఎస్పీ వెంకట్‌రెడ్డి సందర్శించి, భద్రతా చర్యలను పరిశీలించారు. చిన్నశంకరంపేటలో ఉపాధ్యాయ 98శాతం, పట్టభద్రులు 69.91 శాతం పోలింగ్ నమోదయ్యింది. చిన్నశంకరంపేట పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఓటును మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు వినియోగించుకున్నారు. టేక్మాల్ మండలంలో పట్టభద్రులు 77శాతంగా, టీచర్స్ 100 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల నియమావళిని కాంగ్రెస్ నాయకులు ఉల్లంగించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీకి ఓటు వేసిన అనంతరం కొందరు తాము మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్‌రెడ్డికి వేసినట్లుగా వాట్సప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో మధ్యాహ్నం 12.35కు ఓటర్లను ప్రభావితం చేసే విధంగా పోస్టులు పెట్టారు. చేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 76.88 శాతం, 97.5శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలను మెదక్ అడిషనల్ ఎస్పీ ఆడ్మిన్ మహేందర్ పరిశీలిచారు. శివ్వంపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి పరిశీలించారు. 76.48, 91.48 శాతం పోలింగ్ నమోదైంది. కౌడిపల్లిలో పోలింగ్ కేంద్రంలో 82% నమోదైంది. ఈ ప్రక్రియను తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. పెద్దశంకరంపేట మండలంలో 80 శాతం, 93 శాతం ఓటింగ్ నమోదైంది. వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామాయంపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మెదక్ ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. నర్సాపూర్ డివిజన్‌లోని కొల్చారం, చిలిపిచెడ్, కౌడిపల్లి, నర్సాపూర్, శివంపేట్ మండల్లాలోని పోలీంగ్ కేంద్రాల్లో ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ ఓటర్లు 76.36 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ 96.36 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రేగోడ్‌లో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 77శాతం, 100 శాతం నమోదైంది. అల్లాదుర్గంలోని జడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రంలో 73.37 శాతం, 100శాతం తమ ఓటు నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కొనసాగాయాయని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చారు. కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్ చేరే వరకు పటిష్ట భద్రత, రూట్ బందోబస్తు చేస్తామన్నారు. -న్యూస్ నెట్‌వర్క్, మెదక్, ఫిబ్రవరి27

చేగుంటలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ అడ్మిన్‌మహేందర్

రామాయంపేటలో మెదక్ ఆర్డీవో రమాదేవి పరిశీలన

నిజాంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు

చిలిపిచెడ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ మాజీ సర్పంచులు బెస్త లక్ష్మణ్, స్రవంతి

## రాబిన్‌సన్‌కు మాజీ ఎమ్మెల్యే నివాళి

మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 27: అనారోగ్యంతో మృతి చెందిన మెదక్ చర్చి మాజీ ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రాబిన్‌సన్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి గురువారం పరామర్శించారు. మృతదేహానికి నివాళుర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

**మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ**

మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బెండల నిర్మల మామ ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిర్మల గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అధికారులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య

నర్సాపూర్, ఫిబ్రవరి 27: మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య కోరారు. గురువారం నర్సాపూర్ కోర్టులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నర్సాపూర్ కోర్టులో నిర్వహిస్తున్నామన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవచ్చన్నారు. సమావేశంలో ఏపీపీ రాఘవేంద్ర, ఏజీపీ సుధాకర్, ఎక్సైజ్ సీఐ పద్మ, ఎస్సై అరుణ, బార్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, లోక్‌అదాలత్ బెంచ్‌మెంబర్ మధుశ్రీ, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి పాల్గొన్నారు.

## బాల సదనాన్ని పరిశీలించిన జడ్జి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 27: జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలసదనంలో ఉన్న పిల్లల చదువు ఆరోగ్యం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాల తనిఖీ చేసి ఆహారం గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో బాలసదనం ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు కంఠారెడ్డి ఆర్థిక సాయం


అధికారులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య

నిజాంపేట, ఫిబ్రవరి 27: నస్కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అబ్దుల్ తండ్రి ఇమామ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మృతుడి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలను బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దుర్గయ్య, నగేశ్‌యాదవ్ అందజేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎస్సై నారాయణ తెలిపారు. గురువారం రుద్రారంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ప్రారంభించారు.

## ఏడుపాయల్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కొల్చారం, ఫిబ్రవరి 27: కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులో గుర్తు తెలియని మృతదేహం గురువారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఏడుపాయల దేవస్థానానికి వెళ్లే మార్గంలో మొదటి బ్రిడ్జి ఎడమ పుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడు. అతడి వయస్సు సుమారు 35 నుంచి 40 ఏండ్ల మధ్య ఉటుం ది. ఒంటిపై బూడిద రంగు, దానిపై డిజైన్‌తో కూడిన చొక్కా, నీలి రంగు జీన్స్ ప్యాంట్, చాక్లెట్ రంగులో నిక్కర్ ధరించి ఉన్నాడు. కుడిచేయికి పసుపు, ఎరుపు రంగు గల దారం ఉంది. మృతదేహాన్ని మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఎస్ఐపీ కొల్చారం 8712657919, సీఐపీ మెదక్ రూరల్ 8712657916 నంబర్లలో తెలుపాలని కోరారు. పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రటరీ విస్లావత్ అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహమ్మద్‌గౌస్ తెలిపారు.

పుట్‌పాత్‌పై గుర్తు తెలియని మృతదేహం

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శివ్వంపేట, ఫిబ్రవరి 27: రత్నాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు పోచయ్యకు మంజూరైన రూ.17,500, పిల్లుట్లకు చెందిన సోమన్నగారి పోచాగౌడ్‌కు రూ.51వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్ గురువారం అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఇందిరాశ్రీనివాస్, బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, కల్లూరి ముత్యాలు, అంజిరెడ్డి, నారాయణరావు, రామచందర్ గౌడ్, దామోదర్‌రెడ్డి, పిల్లి మధు ఉన్నారు.

## చిరుత దాడిలో కుక్క మృతి

రామాయంపేట,ఫిబ్రవరి 27: మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని అటవీ ప్రాంతంలో కొద్దిరోజులుగా చిరుత సంచారం మండల వాసులను భయాందోళనకు గురిచేస్తున్నది. గురువారం మండలంలోని గొల్పర్తి గ్రామంలో రైతు పేరానీ లింగం పొలం వద్ద కాపాలాగా ఉన్న కుక్కను చిరుత దాడిచేసి చంపింది. అటవీ అధికారులు స్పందించి చిరుతను వెంటనే పట్టుకోవాలని రైతులు కోరారు. పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయంగా ఉందని రైతులు వాపోతున్నారు.

చిలిపిచెడ్, పెద్దశంకరంపేటలో బండ్ల ఊరేగింపు

# శివపార్వతుల కల్యాణంలో ఎమ్మెల్యే

శివ్వంపేటలో శివలింగాన్ని దర్శించుకుంటున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్: పెద్దచింతకుంటలో జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, ఫిబ్రవరి 27: శివ్వంపేటలోని ఉమా మహేశ్వరాలయంలో మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో గురువారం శివపార్వతుల కల్యాణం జరిగింది. ఈ కల్యాణోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై పూజలు చేశారు. మాజీ జడ్పీటీసీ సొంత ఖర్చుతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పబ్బ రమేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, యాదాగౌడ్, కల్లూరి వెంకటేశ్, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

### ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కొల్చారం, ఫిబ్రవరి 27: మండలంలోని పోతంశెట్టిపల్లిలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయాన్ని మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఏడపాయల దుర్గమ్మను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో పోతంశెట్టిపల్లిలో సందర్శించారు. కొమ్ముల యాదాగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో మండల నాయకులు నరేందర్‌రెడ్డి, భాగారెడ్డి, ఉదయ వేమారెడ్డి, కరెంటు రాజాగౌడ్, తుంకులపల్లి సంతోష్ రావు, ముత్యం ప్రవీణ్ కుమార్, పాండ్ర వెంకటేశం, గౌరీశంకర్, సిద్ధిరాములు, చిట్యాల యాదయ్య పాల్గొన్నారు.

### ఘనంగా వనదుర్గామాత జాతర

నర్సాపూర్, ఫిబ్రవరి 27: పెద్దచింతకుంటలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వనదుర్గామాత జాతర ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ శివకుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకట నర్సింగారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బాల్‌రాజ్, రాములు యాదవ్, శ్రావణ్, విజయ్ పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి

సావిత్రి (ఫైల్)

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27: చెరువులో పడి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని సూరారంలో గురువారం జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సావిత్రి (39), దుర్గయ్య దంపతులు. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. బుధవారం సావిత్రి గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చెరువు వద్ద గాలించగా నీటిలో సావిత్రి మృతదేహం లభ్యమైంది. ఆమె భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పురుగు మందు తాగి యువకుడు మృతి

నవీన్ (ఫైల్)

రామాయంపేట, ఫిబ్రవరి 27: చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ప్రగతి ధర్మారంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీన్(17) పది రోజుల క్రితం క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. గురువారం నవీన్ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

## మృతదేహం లభ్యం

కొల్చారం, ఫిబ్రవరి 27: వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ లోని పోతంశెట్టిపల్లి శివారులో గురువారం జరిగింది. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం చంద్రాయన్‌పల్లికి చెందిన పట్లూరి సిద్దిరాములు (50) ఏడుపాయల జాతరకు వెళ్తున్నానని చెప్పి బయల్దేరాడు. గురువారం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఏడపాయలకు వెళ్లు మార్గంలో కొమ్ము రాజు కిరాణం డబ్బా పక్కన అనుమానాస్పదంగా మృతిచెందాడు. మృతుడి కొడుకు సుధాకర్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# దారులన్నీ ఏడుపాయలకే..


వనదుర్గమాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

జాతరలో అదనపు కలెక్టర్ నగేశ్

దివ్వెల కాంతుల్లో ఆలయం.. (ఇన్‌సెట్‌లో అమ్మవారు)

ఏడుపాయల్లో బండ్ల ఊరేగింపు

- దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎస్పీ
- రెండో రోజు బండ్ల ఊరేగింపు
- శివమెత్తిన శివసత్తులు

జాము నుంచే మంజీరానదిలో స్నానాలు చేసిన భక్తులు దుర్గమ్మను దర్శించుకుని ఉపవాస దీక్షలు విరమించారు. శేరి సుభాష్‌రెడ్డి దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. జాతరలో ప్రధాన ఘట్టమైన, జానపదులకు అద్దంపట్టే బండ్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఊరేగింపులో సుమారుగా 100 బండ్లు పాల్గొన్నాయి. ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆర్డీవో రమాదేవి బండ్ల ఊరేగింపును అనుక్షణం పర్యవేక్షించారు.

### ఘనంగా బండ్ల ఊరేగింపు

కొప్పోల్, చండూర్, చిన్నశంకరంపేట, కౌడిపల్లి గ్రామాల్లోని ఆలయాల్లో బుధవారం రాత్రి బండ్లకు సప్త వర్ణాల చీరలు, రంగు రంగుల కాగితాలతో అలంకారాలు చేశారు. వేప, మామిడి కొమ్మలు, చీరలు, రవికలు, కొబ్బరి మట్టెలతో అలంకరించి దేవతామూర్తుల ప్రతిమలను బండ్లపై ఉంచారు. గ్రామస్తులు మొక్కులు తీర్చుకొని, అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను పురవీధుల గుండా ఊరేగిపుగా తీసుకువచ్చి అమ్మవారి చుట్టూ ప్రదర్శించారు.

-న్యూస్ నెట్‌వర్క్, మెదక్, ఫిబ్రవరి27

పాపన్నపేట: వనదుర్గామాత అమ్మవారి దర్శనానికి బారులుదీరిన భక్తులు

చేగుంట మండలం రాంపూర్‌లోని అగ్రహారం వద్ద ఓగ్గు కథ వీక్షిస్తున్న భక్తులు

ఏడుపాయల్లో బండ్ల ఊరేగింపు

ఏడుపాయల్లో శివసత్తుల పూనకాలు

**ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION**
(Incorporated under the State Financial Corporation Act LXIII of 1951)
TELANGANA DIVISION, SANGAREDDY BRANCH

**PUBLIC NOTICE**

The General Public/Financial Institutions/Banks are hereby informed by M/s. APSFC, Sangareddy Branch that **M/s.Dhanyalaxmi Rice Industries,** Sy.No.50, Jandapally Village, Nagulapally Gram Panchayat, ToopranMandal, Medak District represented by its Partners 1. **Sri Chinnayeluka Sanjeeva Reddy,** S/o. Sri Ch. Penta Reddy, Aged about 63 years, and 2.**Sri Chinnayeluka Srinivas Reddy,** S/o. Sri Ch. Penta Reddy, aged about 54 years, both are R/o. H.No.1-33(1-4 Old), Nagulapally Village, Toopran Mandal, Medak District has agreed to offer the following Schedule Property as Primary cum Collateral Security by way of Deposit of Title Deeds to M/s APSFC, Sangareddy Branch against the Additional Term Loan sanctioned to **M/s.Dhanyalaxmi Rice Industries,** Sy.No.50, Jandapally Village, Nagulapally Gram Panchayat, Toopran Mandal, Medak District represented by its Partners 1.**Sri Chinnayeluka Sanjeeva Reddy,** S/o. Sri Ch. Penta Reddy, Aged about 63 years, and 2.**Sri Chinnayeluka Srinivas Reddy,** S/o. Sri Ch. Penta Reddy, aged about 54 years, both are R/o. H.No.1-33(1-4 Old), Nagulapally Village, Toopran Mandal, Medak District. The Borrower/ Sureties are entitled to the schedule property by virtue of Regd. Sale Deed Doc. No. 1682 of 2012, dated 19-11-2012 with the office of the SRO, Toopran, Medak District. Except these Documents they are not having any other Documents for the schedule property and they are the joint owners of these property. Hence, anyone having any objections for this proposed mortgage may kindly intimate the undersigned in writing within **Seven Days** from the date of this notification. Otherwise this property will be construed as having clear title and will be taken for Mortgage and subsequent objections if any will not be entertained/ binding to us.

**SCHEDULE OF PROPERTY**

**The Property belongs to M/s.Dhanyalaxmi Rice Industries.**
**Regd. Sale Deed Doc. No. 1682/2012, dt.19-11-2012.**
Freehold interest in all that land admeasuring Ac.1.00 Gts or 4840 Sq.Yds (out of Ac.2-37 Gts), in Sy.No.50, situated at Jandapally (V), ToopranMandal, Medak District and bounded by: **North:** Agricultural land of Vendor, **South:** Agricultural land of Ramchandra Reddy, **East:** Agricultural land of Vendor and **West:** Narsapur Road.

**Sd/- BRANCH MANAGER**
A. P. State Financial Corporation
(Ph. No. 9701535679 & 7981394998)
Sangareddy Branch, Plot Nos. 38 & 39,
Ground Floor, APSFC Building, Behind ICICI Towers,
Hyderabad- 500032.

PLOT NOS. 38 & 39, APSFC BUILDING, GROUND FLOOR, ICICI TOWERS, FINANCIAL DISTRICT, NANAKRAMGUDA, HYDERABAD-500 032. Cell No: 7981394998
e-mail: **srd-general@tgsfc.in. www.apsfc.com**